19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 10 జులై 2025 | పేజీలు : 8

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 9 :** విద్యార్థులకు నాయకత్వపు లక్షణాలు చాలా అవసరమని వాటి ద్వారా విద్యార్థుల్లో నూతన ఉత్సాహం కలుగుతుందని మరియు చదువులో రాణించినందుకు అవకాశం ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి కెప్టెన్స్ %డ% వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక స్పృహ ఉండాలని ముఖ్యంగా విషయాల పట్ల పరిపూర్ణ అవగాహన పెంచుకోవాలని సూచించారు నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు అనేక అంశాల గురించి చక్కటి అవగాహన పెంపొందించుకోవాలని తద్వారా వారికి ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతో పాటు పలు సామాజిక కార్యక్రమాల గురించి చక్కటి అవగాహన కల్పిస్తున్నామని అందులో భాగంగానే ప్రతి సంవత్సరం లాగే ఈ విద్యా సంవత్సరం కూడా పాఠశాలలోని లక్ష్య - తేజస్- శర స్ - ధ్రువ విభాగాలకు నిర్వహించినటువంటి కెప్టెన్స్ వైస్ కెప్టెన్స్ ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులకు నేడు ప్రమాణ స్వీకారోత్సవాన్ని చాలా గొప్పగా స్ఫూర్తిదాయకంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన విద్యార్థులకు -2లో

## జగిత్యాల జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 9:** జగిత్యాల జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని, అన్ని రంగాల్లో జిల్లాను ముందు ఉంచుతానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా అధికారులు సహకరించాలని, చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. బుధవారం జగిత్యాల కలెక్టరేట్లో జిల్లా అభివృద్ధిపై మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్సీ రమణ, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డా. ఎం. సంజయ్ కుమార్, డా.కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు. సాగునీరు, తాగునీరు, విద్యా, వైద్యం, వ్యవసాయం పౌరసరఫరాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ,రోడ్లు భవనాల శాఖ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధితో పాటు వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2027 సంవత్సరంలో ధర్మపురి క్షేత్రంలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయని, వీటిని అద్భుతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. పుష్కరాల్లో భాగంగా ఇప్పటినుంచే ధర్మపురి క్షేత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధర్మపురిని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. జగిత్యాల జిల్లాలో అధిక శాతం మంది వ్యవసాయ రంగంపైనే జీవిస్తున్నారని, రైతులకు సాగునీరు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా - 2లో

## ప్రైవేటీకరణ పై నిరసన జ్వాలా?




**విద్యుత్ సంస్థలు ప్రవేటేజ్ చేస్తే ఉరుకోం**

జగిత్యాల చురకలు ప్రతినిధి జులై (09) : యూపీలో విద్యుత్ రంగం ప్రైవేటీకరణపై తెలంగాణలో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ విద్యుత్ ప్రైవేటీకరణను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా 27 లక్షల మంది విద్యుత్ ఉద్యోగ, కార్మికులు నిరసన తెలియజేస్తున్నారు. గత 184 రోజుల నుండి ఆందోళన కార్యక్రమాలు నడుతస్తు న్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ అఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్ పిలుపు మేరకు తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ స్పష్టం చేసింది. యూపీ ఉద్యోగులకు సంఘీ భావం తెలుపుతూ జగిత్యాల జిల్లా మెట్ పల్లి పటణం లోని డివిజన్ విధ్యుత్ శాఖ కార్యలయం ముందు బుధవారం విధ్యుత్ జెఎసి పిలుపు మేరకు అన్ని విభాగాల అదికారులు, సిబ్బంది, కార్మికులు నిరసన చెప్టటారు. ఈసందర్భంగా పలు యునియన్ ల నాయకులు మాట్లాడుతూ యూపీ ఉద్యోగులకు. సంబంధించి సర్విస్ రెగ్యులేషన్లను మార్చి రిమూవల్ చేసేందుకు యూపీ ప్రభుత్వ యాజమాన్యం ప్రయత్నించిందని దీనికి -2లో

# అదే కొంప ముంచిందా!
# పగ పెంచిందా!





- **కొంపముంచిన అత్యాశ**
- **ఊహల పల్లకిలో దందా**
- **వర్కవుట్ కాని నెట్‌వర్క్**
- **హంతకురాలిగా పిన్ని**
- **సభ్యసమాజంలో చులకన**

**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జులై 07, :** **అత్యాశ పరువు తీసింది. కొంప ముంచి కొల్లేరు చేసింది. కోటి ఆశలతో లక్షల రూపాయలు పెట్టుబడి పెడితే... ఆ నెట్‌వర్క్ కాస్తా వర్కవుట్ కాలేదు. దాంతో ఏమి చేయాలో తెలియక ఇంటోళ్లపై పగ పెంచుకుంది. నెట్‌వర్క్ దందాలో పెట్టుబడి పెట్టిన లక్షలు తిరిగిరావేమోనని గ్రహించి... ఇంట్లో తనకు విలువ లేదని భ్రమించి... పచ్చని సంసారంలో చిచ్చు పెట్టుకుంది మమత అలియాస్ మౌనిక. ఆదర్శనగర్ చిన్నారి హత్యకేసులో పిన్ని నిందితురాలిగా తేలడంతో రోజుకో కథనం తెరపైకి వస్తోంది.....**

**అంత క్రూరత్వం దేనికి...**

ఆదర్శనగర్ చిన్నారి హత్య కేసు తొలుత ట్రాక్ తప్పినట్లు కనిపించింది. ఆ క్రమంలో ఏవేవో కథలు వినిపించాయి. అయితే జిల్లా ఎస్పీ స్వయంగా రంగంలోకి దిగి హత్య జరిగిన రోజు రాత్రంతా కోరుట్లలోనే ఉండి పోలీసులను అప్రమత్తం చేశారు. దాంతో గంటల వ్యవధిలో కేసు కాస్తా కొలిక్కి వచ్చింది. దాదాపు యాభై మందిని ఇంటరాగేషన్ చేసినట్లు ప్రచారం జరిగింది. చివరకు సొంతింటి పిన్ని హంతకురాలిగా తేలింది. గోరుముద్దలు తినిపించిన చిన్నమ్మే... గొంతు కోసి మర్డర్ చేసింది. అయితే పిన్ని అలా ఎందుకు ప్రవర్తించింది... అంత క్రూరత్వం దేనికోసమనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి.

**అదే కారణమా...**

భర్త విదేశాల్లో కష్టపడి సంపాదిస్తున్నాడు. ఏ లోటూ లేని కుటుంబం. చీకూచింతా లేకుండా హాయిగా గడిచిపోతున్న జీవనం. భర్త, పిల్లలతో మంచి లైఫ్ లీడ్ చేస్తున్న మమత ఎందుకో దారి తప్పినట్లైంది. డబ్బు మీద అత్యాశనో.. లేదంటే లెక్కకు మించి డబ్బు కానరావడంతో దాన్ని డబుల్ చేద్దామనే ఆలోచనో ఏమో గానీ... మొత్తానికి నెట్‌వర్క్ బిజినెస్ మీదకు ధ్యాస మళ్లింది. అలా బిట్ కాయిన్ వ్యాపారంలో మమత లక్షలకు లక్షలు పెట్టుబడి పెట్టిందనే టాక్ వినిపిస్తోంది. అయితే ఆమెకు ఆ వ్యాపారం ఎవరు పరిచయం చేశారు... భర్తకు తెలియకుండా లక్షల రూపాయలు ఎలా దారి మళ్లిస్తుందనే అనుమానాలు కొకొల్లలు. మొత్తానికి వర్కవుట్ కాని నెట్‌వర్క్‌లో తాను డబ్బులు పెట్టి ఇరుక్కుపోయాననే భావన ఆమెను కృంగదీసిందేమోననే డౌటానుమానాలు వెంటాడుతున్నాయి. అదలావుంటే ఇతరత్రా కారణాలు, అంతులేని అనుమానాలు తెరమీదకు వస్తున్నప్పటికీ... మేజర్ కారణం బిట్ కాయిన్ ఉచ్చు మాత్రమే అంటున్నారు కొందరు. తిరిగిరాని డబ్బుల గురించి తన భర్తకు ఎలా చెప్పాలో తెలియక... ఆ విషయాన్ని సైడ్ ట్రాక్ పట్టించడానికే ఇంతటి ఘాతుకానికి పాల్పడిందేమోననేది మరో కోణంగా కనిపిస్తోంది.

**నెట్‌వర్క్ సూదిగాళ్లు...**

జగిత్యాల జిల్లాలో నెట్‌వర్క్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. మాయమాటల మంత్రజాలంతో... ఏవేవో కాయిన్ల పేర్లు చెప్పి లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టిస్తున్నారు. ఇంత పెడితే అంత అంటూ ఇక్వేషన్లు సరిగా లేని క్యాలికులేషన్లు చెబుతూ బురిడీకొట్టిస్తున్నారు. మాతో చేరితే కోట్లు కూడబెట్టుడే అంటూ కహానీల పరంపరతో నెట్‌వర్క్ సూదిగాళ్లు రెచ్చిపోతున్నారు. లోలోపల మీటింగ్‌లు పెడుతూ... జనాలను ఆశల పల్లకిలో ఊరేగిస్తున్నారు. అయితే లెక్కల్లో ఎక్కాలు వచ్చినోళ్లే ఎక్కువగా మోసపోతుండటం గమనార్హం. సూదిగాళ్లు చెప్పే పాఠాలు అట్లా ఉంటాయి మరి. ఇక రెండో కేటగిరీ... అమాయక జనాలు. తమ -2లో

## మూతపడ్డ పరిశ్రమలను తెర్పించండి

**-కేంద్ర మంత్రి దేవగౌడను కోరిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 9.:** రాష్ట్రంలోని సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ), స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్) పునరుద్ధరణకై కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.మూతపడిన ఈ పరిశ్రమల పునరుద్ధరణ దిశగా చర్యలు చేపట్టేందుకు సమగ్ర నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను కేంద్రమంత్రి కుమారస్వామి ఆదేశించారు.గతంలో ఇచ్చిన హామీ మేరకు సిసిఐ, ఎస్ఐఐఎల్ పై కేంద్రమంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం పట్ల మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణలో పారిశ్రామిక ప్రగతి, ఉపాధి కల్పన రంగాలను బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామన్న మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ పునరుద్ధరణకు నోచుకున్నట్లుగానే సిసిఐ, ఎస్ఐఐఎల్ ల పునరుద్ధరణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు బుధవారం న్యూఢిల్లోలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామితో వారి నివాసంలో సమావేశమయ్యారు . గత పర్యటనలో కేంద్రమంత్రి కుమారస్వామిని కలిసిన సమయంలో సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ), భద్రాద్రి కొత్తగూడెంలోని స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్) పునరుద్ధరణ పై చర్చించేందుకు త్వరలోనే సమావేశమవుదామని కేంద్రమంత్రి కుమారస్వామి హామీ ఇచ్చిన నేడు ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కుమారస్వామి ఆధ్వర్యంలో సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా సిఎండి సంజయ్ బంగా, ఇతర సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖల అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ), స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్) పునరుద్ధరణ అవసరాన్ని, ప్రాధాన్యతను మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రికి వివరించారు. గతంలో పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ పునరుద్ధరణను రూ. 5000 కోట్లతో చేపట్టిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆదిలాబాద్ లోని సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ), స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్) మూతపడడానికి దారితీసిన పరిస్థితులను, ఈ పరిశ్రమల పునరుద్ధరణతో యువతకు ఉపాధి అవకాశాల మెరుగుదల, ఆర్థికాభివృద్ధి తదితర అంశాలను మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రికి వివరించారు. తెలంగాణలో నెలకొని వున్న కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల పనితీరుతో పాటు, సంబంధిత పరిశ్రమల పునరుద్దరణకు చర్యలు చేపట్టే దిశగా సమీక్షను నిర్వహిస్తానని కేంద్రమంత్రి మంత్రి శ్రీధర్ బాబుకు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాల మేరకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో కెప్టెన్స్...

**మొదటి పేజీ తరువాయి....**బ్యాడ్జిలను ప్రధానం చేసి పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నిబద్ధత కలిగి ఉంటామని మరియు నిస్వార్ధంగా సేవను నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అదే కొంప ముంచిందా..! పగ పెంచిందా.. !

**మొదటి పేజీ తరువాయి...** దగ్గర లేకున్నా... అప్పు జేసి మరీ పెట్టుబడులు పెడుతున్నారట. ఇక ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖులు, పేరు మోసిన డాక్టర్లు, రాజకీయ నాయకులు... ఇలా కాదెవ్వరు కాయిన్లు కొనడానికి అనర్హమన్నట్లుగా ఎగబడి ఎగబడి పెట్టుబడులు పెడుతున్నారనే విషయం బహిరంగ రహస్యమే.

**ఎన్ని కంపెనీలు మాయమైనా...**

ఏవేవో కాయిన్ల పేర్లు చెప్పి... లక్షల్లో పెట్టుబడులు పెట్టిస్తున్నారు నెట్వర్క్ సూదిగాళ్లు. పది ఫెయిలైనా సరే... నాలుగు మాటలు వస్తే చాలు అదే అర్హతగా ఇలాంటి వలయపు వ్యాపారంలోకి వస్తున్నారు చాలామంది. చైన్ లింకులో తమ పైనున్న లీడర్స్ చెప్పే నాలుగైదు ముచ్చట్లు తమకు తెలిసినోళ్లకు వల్లిస్తున్నారు. తద్వారా లక్షల్లో పెట్టుబడులు పెట్టిస్తున్నారు. మనోడే కదా అని నమ్ముతూ... ఎంతోమంది నెట్వర్క్ మార్కెటింగ్ మాయాజాలానికి బలవుతున్నారు. ఇప్పటికే ఎన్నో కంపెనీలు మూతపడ్డా... జనాలు మాత్రం అవేవీ పట్టించుకోవడం లేదు. ఎవడు ఏది చెబితే అది నమ్ముతూ... గొర్రెల్లా తలలూపుతూ లక్షలు పోగొట్టుకుంటున్నారు.

**రూపాయి రూపాయి కూడబెట్టి...**

నెట్వర్క్ సూదిగాళ్ల మాటలతో... కష్టపడి కూడబెట్టినదంతా పోగొట్టుకుంటున్నారు చాలామంది. ఆశ మంచిదే గానీ... అత్యాశే మనిషిని సర్వనాశనం చేస్తుంది. కుటుంబాన్ని ఒక రేంజ్‌లో ఉంచడానికి కోట్లు కూడబెట్టాలనే ఆశ ఉంటే చాలదు... దానికి తగ్గట్లుగా కష్టపడి సంపాదించాలి. అంతేగానీ... అత్యాశకు పోయి రాత్రికి రాత్రి కోటీశ్వరుడిని అయిపోతాననే కలలుగనడం ఏమాత్రం మంచిది కాదంటున్నారు ఆర్థిక నిపుణులు. ఇక్కడ ఒక చిన్న లాజిక్ ఏంటంటే... ఏ కంపెనోడు కూడా రూపాయికి వంద రూపాయలు ఇవ్వలేడు. మార్కెటింగ్ మాయాజాలంతో ఏవేవో కథలు చెబుతారు... జనాలను బురిడీ కొట్టిస్తారు. జీవితమైనా, పెట్టుబడులైనా... ఇంకే విషయమైనా ఎవరి విచక్షణ వారికి ఉండాలి. లేదంటే బిట్ కాయిన్ ఊహాల పల్లకిలో ఊరేగి... పచ్చనిసంసారంలో చిచ్చు పెట్టుకున్న మమత లాంటి ఉదంతాలే కనిపిస్తాయి. తస్మాత్ జాగ్రత్త.

# జగిత్యాల జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి

**మొదటి పేజీ తరువాయి....** తాగునీటి విషయంలోనూ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వ్యవసాయ సీజన్ లో గ్రామాల్లో యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచుతానని, అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. అధికారులు బాధ్యతయుతంగా విధులు నిర్వర్తిస్తూ పేదలకు అండగా నిలవాలని, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. అభివృద్ధి విషయంలో ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో మాట్లాడి నిధులు తెచ్చే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా జిల్లా అభివృద్ధికి ఏ విధంగా మేలు జరుగుతుందనే అంశంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని, ఆ విధంగా ఆలోచించి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చేస్తానని పేర్కొన్నారు. గతంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ గా పనిచేసిన అనుభవం ఉన్న నేపథ్యంలో తన శాఖకు వన్నెతెచ్చే విధంగా పనిచేస్తానని తెలిపారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని చెప్పారు. జగిత్యాలలో నూతన డిగ్రీ కాలేజ్, స్టడీ సర్కిల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో ప్రభుత్వ పథకాలు 100కు 100శాతం అమలు చేయడంలో అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిబంధనల మేరకు పనిచేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ఆలయాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. అత్యంత పవిత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో తాగునీటి సమస్య పరిష్కారానికి మంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో వైద్యపరంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మెడికల్ కాలేజీలో అన్ని సౌకర్యాలు కల్పించాలని సిబ్బంది భర్తీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు అభివృద్ధి విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ గతంలో పెండింగ్లో ఉన్న మన ఊరు మనబడి కార్యక్రమానికి సంబంధించిన నిధులు మంజూరు చేయించాలని మంత్రిని కోరారు. వర్షాకాలం నేపథ్యంలో మున్సిపల్ అధికారులు పట్టణాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వరద డ్యామేజ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న ఆలయ నిర్మాణ పనులను అధికారులు సత్వరమే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దేవదాయ శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ జగిత్యాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా జగిత్యాలలో కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టాలని కోరారు. జగిత్యాల కళాశాల ఏర్పాటు అయి 60 ఏళ్లు నిండిన నేపథ్యంలో వజ్రోత్సవాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తద్వారా టెంపుల్ టూరిజం బాగా అభివృద్ధి అవుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ సూచించిన అంశాలను తప్పకుండా పరిశీలించి అమలుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. జిల్లాలో రైతులకు ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డిఓ మధుసూదన్, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ పై నిరసన జ్వాలా?





**మొదటి పేజీ తరువాయి...**వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులు, ఉత్తం ప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేట్‌పరం చేయవద్దని , విద్యుత్ ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేయవద్దని డిమాండ్?చేస్తున్నామన్నారు. యూపీలో ఉద్యోగులను టెర్మినేషన్?, రిమూవల్? చేసినా, సర్వీస్?రెగ్యులేషన్స్?మార్చి ఉక్కుపాదం మోపే ప్రయత్నం చేసినా దేశవ్యాప్త ఆందోళనలు, నిరసనలు తప్పవని పాలకును హెచ్చరిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగానూ విద్యుత్?ఉద్యోగులం అంతా ఒక్కతాటిపై ఉంటామని, వారిని తొలగించేందుకు యత్నిస్తే దేశవ్యాప్త ఆందోళనకు వెనకడుగు వెయ్యమన్నారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ కానివ్వకుండా చూస్తామని దానికోసం ఎంతవరకైనా వెళ్లడానికి వెనకడుగు వేయమని అన్నారు.ఈకార్యక్రమంలో డిప్లొమా అసోసియేషన్ అధ్యక్షుడు ,ఎడిఈ మనోహర్,ప్రదిఫ్ ,1104 యూనియన్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్, సెక్రెటరీ సురేష్,327 యునియన్ అధ్యక్షుడు వేణురెడ్డి,ప్రధానకార్యదర్శి హరి ప్రసాద్, సిఐటియు యునియన్ అధ్యక్షుడు గంగాధర్, ప్రధానకార్యదర్శి తస్లిమ్ పలు విభాగల సిబ్బంది పాల్గొన్నారు.

**విద్యుత్ ప్రైవేటీకరణతో రైతులకు కష్టాలు**
**మెట్ పల్లి ఎడిఈ మనోహర్**

విద్యుత్ ప్రైవేటీకరణతో ఉద్యోగులు మాత్రమే కాదు, రైతులు, ప్రజలకు కష్టాలు తప్పవని మెట్ పల్లి ఎడిఈ దురిశెట్టి మనోహర్ అన్నారు.బుధవారం మెట్ పల్లి పటణం లో విద్యుత్ శాఖ అధ్వర్యం చేస్తున్న సమ్మె మద్దతు ఇచ్చిన అయన మాట్లాడుతూ విద్యుత్ ప్రైవేటీకరణతో ఉద్యోగులు మాత్రమే కాదు, రైతులు, ప్రజలకు కష్టాలు తప్పవని తెలంగాణ ఎలక్ట్రిసిటీ యునియన్స్ అధ్వర్యం లో ఉధ్యోగు సమ్మె లో విద్యుత్ సంస్థ ప్రైవేటీకరణ చేయరాదని కేంద్రంతో చేస్తున్న పోరాటంలో యూనియన్ లతో సమిష్టి గా అందరూ కలిసి . విద్యుత్ శాఖలో ఎన్ని సంఘాలు ఉన్నప్పటికీ కార్మికుల పక్షాన అందరం కలిసి పోరాటం చేస్తమన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణతో రైతులు, ప్రజలకు తీరని కష్టాలు భవిష్యత్తులో తప్ప వని హెచ్చరించారు. రైతులు, ప్రజలు విద్యుత్ సంస్థను ప్రైవేటీకరణ చేయరాదని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఎడిఈ పెర్కోన్నారు.

**ప్రవేటికరణ చేస్తె పోరాటం ఉద్రిక్తత చేస్తాం**
**ఎం లక్ష్మణ్ (1104 డివిజన్ యునియన్ అధ్యక్షుడు)**

విధ్యుత్ శాఖ ను ప్రవేటికరణ చేస్తె పోరాటం ఉద్రిక్తత చేసి అన్ని యునియన్ లను సంఘటితం చేసి పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతాం.విద్యుత్ శాఖలో ఎన్ని సంఘాలు ఉన్నప్పటికీ కార్మికుల పక్షాన అందరం కలిసి పోరాటంచేస్తాం.

**విద్యుత్ ప్రైవేటీకరణతో రైతులు, ప్రజలకు నష్టంఠ**
**వేణుగోపాల్ రెడ్డి (327 యునియన్ డివిజన్ అధ్యక్షుడు)**

విద్యుత్ శాఖ ప్రైవేటీకరణతో ఉద్యోగులు మాత్రమే కాదు రైతులకు, ప్రజలకు తీరని కష్టాలు భవిష్యత్తులో తప్పవు రైతులు, ప్రజలు విద్యుత్ సంస్థను ప్రైవేటీకరణ చేయ రాదని సంస్థ సహకారాన్ని అందించి విధ్యుత్ శాఖ కు మద్దతు పలికి ప్రవేటికరణ అపేందుకు తమతో నడిచి రావాలి.

**ప్రవేటికరణ తో కార్పోరేట్ శక్తులకు పోత్సహం**
**ఎ గంగాధర్ (సిఐటియు యునియన్ డివిజన్ అధ్యక్షుడు)**

విద్యుత్ శాఖ ప్రైవేటీకరణతో కార్పోరేట్ శక్తులకు మరింత ప్రోత్సాహం అందిచినట్లు అవుతుంది. సంస్థలో పనిచేసే లక్షలమంది ఉద్యోగుల తిరని నష్టం జరుగుతుంది కేంద్ర ప్రభుత్వం ప్రవేటికరణ నిర్ణయం మానుకోవాలి. లేదంటే దేశవ్యాప్తంగా ఉధ్యమం చేసి ప్రవేటికరణ అడ్డుకుంటాం

# గ్రామాలలో ఇందిర మహిళ శక్తి సంబరాలు

**-అలరించిన రంగవల్లులు, సమైక్య సంఘాల ఆధ్వర్యంలో సన్మానాలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (09) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని గోదుర్, వర్ష కొండ,ఇబ్రహీంపట్నం,వేముల కుర్తి, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,ఫకీర్ కోండా పుర్,యామపుర్,బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి,కోమటి కోండాపుర్, కేశాపుర్, కోజన్ కోత్తుర్, వర్షకోండ,డబ్బ, అమ్మకపెట్, ఎర్రాపుర్ గ్రామాల్లో29 గ్రామ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘణంగ జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళా సమైక్య భవనాలలో రంగవల్లు లను వేసి చక్కటి అలంకరణ చేశారు.ఐటీ,స్త్రీ స్వశక్తి మహిళా సమైక్య మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసి కేకుకోసి సంబరాలు జరుపు కున్నారు.అనతరం ర్యాలి నిర్వహిం చారు.ఈసందర్భంగా ఇబ్రహింనట్నం ఎపియం శంకర్ మాట్లాడుతు సంఘాలు ఏర్పడి నుండి ఇప్పటివరకు ప్రగతిని చర్చించుకొని, ముందు భవిష్యత్తు ప్రణాళికలు తయారు చేసుకున్నారు. అనంతరం వారికి గ్రామ సంఘాల తరపున శాలువలతో సన్మానిం చారు.మన కమ్యూనిటీ కోఆర్డినేటర్లు అదేవిధంగా గ్రామంలోని మహిళలు గ్రామ సంఘ అసిస్టెంట్లు,పలు శాఖల అదికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చేయూతతో గ్రామాల్లో మహిళా సంఘాల సంబరాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 9 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళా స్వశక్తి సంఘాలు బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలను జరుపుకున్నట్లు ఏపీఎం చంద్రకళ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేయడంతో పాటు ప్రతి మహిళను కోటీశ్వ రురాలు గా చేయడం కోసం ఆర్థిక చేయూత కల్పిస్తూ ఉచిత బస్సు, వడ్డీ లేని రుణం, మహిళలు చదువుకునే విధంగా ఉల్లాస్ కార్యక్రమం,మధ్యలో చదువు ఆపేసిన మహిళలకు ఓపెన్ టెన్త్,ఇంటర్ అవకాశాలు కల్పిస్తూ,లోన్ సౌఖర్యం, ప్రమాద బీమా కల్పిస్తూ ఆర్థిక స్వావలం బన సాధించడానికి,అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం చర్యలుచేపట్టడంతో మహిళా సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తూసంబరాలు జరుపుకున్నారు.మహిళలకు పెట్రోల్ బంకులు,సోలార్ప్లాంట్లను కేటాయిస్తూ ప్రభుత్వం చర్యలు చేపట్టడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా మహిళలు సంబరాలు చేసుకొని తమ మహిళా సంఘాలు సాధించిన ప్రగతిపైచర్చించుకొని, ఆర్థికంగా ఎదిగిన మహిళలను సన్మానిం చారు.సంబరాలలో భాగంగా మహిళా అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖామంత్రి శ్రీమతి సీతక్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షులు,కార్యదర్శి, కోశాధికారి, మరియు సంఘ సభ్యులు, వివో ఏలు, సీసీలు, ఏపిఎం పాల్గొన్నారు.

# ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-మండల పశువైద్యాధికారి డా.మనీషా**



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జులై 9 :** అనారోగ్య పశు వులకు ఉచితంగా చికిత్స అందించాడనికై ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డా.కొమ్మెర మనీషా అన్నారు.బుధవారం మండల బండలింగాపూర్ గ్రామంలో పశువైద్య,పశుసంవర్ధక శాఖ మరియు కోరుట్ల పశువైద్య కళాశాల వారి అధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరాన్ని కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎం.శ్రీనివాస్ ప్రారంభించారు. ఆవులు,గేదెలకు చూడి పరీక్షలు,గర్భకోశ వ్యాధి చికిత్సలు మరియు అనారోగ్యగా ఉన్న గొర్రెలు, మేకల్లో చికిత్స అందించి పశువులకు నట్టల నివారణ మందులు పంపిణి చేసినట్లు తెలిపారు.వర్షకాల దృశ్య పశు వుల్లో వచ్చే వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మ,విశాల్ కుమార్,సురేష్, అశోక్, సిబ్బంది రమణయ్య,రమాదేవి, అజయ్, ఆఫీస్ సబర్డినేట్ దిలీప్, గ్రామస్తులు, పాడిరైతులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 9 :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల పిలుపు మేరకు కోరుట్లలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ప్రదర్శన చేశారు. కోరుట్ల డివిజన్ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్లు, మధ్యాహ్న భోజనం పథకం వర్కర్లు, హమాలి కార్మికులు, బీడీ కార్మికులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి జాతీయ రహదారి వెంట ఊరేగింపుగా నినాదాలు చేస్తూ ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు మాట్లాడుతూ కార్మికులు హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనాన్ని నెలకు రూ.26,000గా పెంచాలని,కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని,సమాన పనికి సమాన వేతనం కల్పించాలని,కనీస పెన్షన్ రూ.9,000 ఇవ్వాలని, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, ఆశ వర్కర్లను ప్రభుత్వ స్కీం వర్కర్లుగా గుర్తించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యాలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ సంఘాలతో చర్చలకు ముందుకు రావాలని లేదంటే జులై 21 నుంచి ఆగస్టు నెల చివరి వరకు పార్లమెంటు సమావేశాల సందర్భంగా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నేతలు సాయికుమార్, గంగారం, ముత్తయ్య, పద్మ, చిన్నవేని, దశరథం, గంగు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడు శ్రీకాంత్ జన్మదిన వేడుక



**చురకలు విలేకరి ఇబ్రహింనట్నం జులై (09) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింనట్నం మండలం లోని గోదుర్ గ్రామస్తుడు,వేములకుర్తి పంచాయతీ కార్యదర్శి,సామాజిక సేవకుడు గుడురు శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా బుధవారం కుంటుబ సభ్యులు,పలుగ్రామలలో పలు చోట్ల జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కోయించి,అయన చేసిన సమాజ సేవలు, రక్తదానలను,పలువురు అపదలలో ఉంటే తనతోపాటు, శ్రీకాంత్ మిత్రబృదం నుండి అర్దిక సేవలను అందిచటం తోపాటు, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న ఆయనను పలువురు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు. ఈకార్యక్రమంలో అయాగ్రామల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రాత పుస్తకాల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (09) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో బుధవారం మెట్ పల్లి కి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో 30 మంది పేద విద్యార్థులకు రాత పుస్తకాలను, ఇతర సామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల పంచాయతీ కార్యదర్శి గూడూరు శ్రీకాంత్,ట్రస్టు అధ్యక్షులు సుర్గి శ్రీనివాస్ గౌడ్ ,పద్మశాలి సంఘ మండల అధ్యక్షుడు చాట్ల గణేష్, చింటూ ,బన్నీ ప్రశాంత్ ,ఉపాధ్యాయులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పొలాసలో లక్ష్మీ సరస్వతీ హోవనం

**-లలితామాత ఆలయ ఫౌండర్ చైర్మన్ స్వరూప**



**జగిత్యాల ప్రతినిధి జూలై (09) :** గురు పౌర్ణమి సందర్భంగా పొలాసలోని లలితమాత ఆలయంలో శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మీ సరస్వతీ హోవన కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్నామని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయ ఫౌండర్ ట్రాస్టీ చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు. ఆలయంలో ప్రతి ఫౌర్ణమి రోజున హెూమం, యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బుధవారం స్వరూప తెలిపారు.శ్రీ నంబీ వేణుగోపాలాచార్య కౌశిక మంగళషాషణంలతో హోవన కార్యక్రమాన్ని తీగుళ్ల విషు శర్మ నిర్వహిస్తారని ఆమే వివరించారు.నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే హెూమంలో భక్తులు పాల్గొనాలని స్వరూప సూచించారు.

## ఎమ్మెల్సీకి ఆహ్వానం అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 9 :** జగిత్యాల పట్టణంలోని నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీకి చెందిన జగిత్యాల అర్బన్ కాలనీ రెసిడెన్సీ సొసైటీ సభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జగిత్యాల అర్బన్ కాలనీ రెసిడెన్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 13న ఆదివారం రోజున జరిగే పోచమ్మ బోనాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్సీ ఎల్.రమణకు అందజేశారు.

# ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 9:** వెల్గటూర్ మండలంలోని అన్ని గ్రామాల సంఘాలలో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం చంద్రకళ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేయడం జరిగిందని, ప్రతి మహిళను కోటీశ్వరులుగా చేయడం కోసం మహిళా సంఘాలలో ప్రతి ఒక్కరికి ఆర్థిక చేయూత కల్పిస్తూ వారికి ఉచిత బస్సు, వడ్డీ లేని రుణం, చదువురాని మహిళలను చదువుకునే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువు నేర్పిస్తూ మధ్యలో చదువు ఆపేసిన మహిళలకు ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ అవకాశాలు కల్పిస్తూ, మరియు లోన్ బీమా, ప్రమాద బీమాను కల్పిస్తూ వారికి ఆర్థిక స్వావలంబన చేకూరుస్తుందని తెలిపారు. అన్ని రంగాలలో మహిళలు ముందు ఉండడం కోసం పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ లు మహిళలచే ఏర్పాటు చేస్తున్నారని, అన్ని గ్రామాలలో మహిళలు సాధించిన ప్రగతిని వివరిస్తూ సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఆర్థికంగా ఎదిగిన మహిళను సన్మానించారు. సంబరాలలో భాగంగా మహిళా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆయా గ్రామ సంఘం అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి, సంఘ సభ్యులు, వివో ఏలు, సీసీలు, ఏపిఎం పాల్గొన్నారు.

# జీవిత బీమా మన కుటుంబాలకు ధీమా



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 9:** జీవిత బీమా మన కుటుంబాలకు ధీమా అని నిజామాబాద్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డి జి ఎం సురేష్ అన్నారు. బుధవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ 7,95 ,000 క్రీడ బీమా చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల పరిధిలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ నందు కౌల్ పూర్ గ్రామానికి చెందిన గాదారి కమల 3 సంవత్సరాల క్రితం ఏఐపి పాలసీ తీసుకుని అనారోగ్య కారణాల వల్ల మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 7,95,000/-రూపాయలను నందిపేట్ ఏ ఎస్ ఐ రియాజ్ మరియు గ్రామ సర్పంచ్ గబ్బర్ సింగ్ ద్వారా నామిని అయినటువంటి భర్త గాదారి మొగులయ్య కు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో డిజీఎం సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జీవిత భీమా ఉండాలి అని భీమ యొక్క ప్రాముఖ్యతను సవివరంగా తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డి ఎం నగేష్ ,బ్రాంచ్ మేనేజర్ అనిల్ గౌడ్ సంజీవ్,ఎంప్లాయిస్ సుధాకర్,అర్జున్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ పురం మోహన్, చిన్నారెడ్డి, రాజశేఖర్, కళ్యాణ్ మరియు సేల్స్ ఆఫీసర్లు వినోద్, ఇస్సపల్లి గంగాధర్, మొగులయ్య, ప్రసాద్ గౌడ్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహంకాళి దేవికి బోనాల పండుగ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 09 :** పిల్లా పాపలు,,,, పాడిపంటలు,సల్లంగా చూడాలని కోరుతూ,,,,,,,,, గంభీరావుపేట మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం, ఆదర్శ మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో మహంకాళి దేవికి బోనాల పండుగ ను భక్తి శ్రద్దలతో బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహిళలు ఇంటికో బోనం ఎత్తారు, వారి వారి ఇళ్ళ నుండి గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా డప్పు చప్పుల్ల మధ్య పోతరాజుల విన్యాసాలతో శివసత్తుల పూనకాలాతో ఊరేగింపు శ్రీ మహంకాళి దేవాలయం వరకు కన్నుల పండుగగా భక్తి శ్రద్దలతో బోనాల ఊరేగింపు సాగింది. ఈ సందర్బంగా బోనాల ఊరేగింపు కార్యక్రమంలో శ్రీ మహంకాళి దేవి ఆలయాన్ని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాలిరెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు నంది కిషన్, తోట శంకర్ లు దర్శించుకున్నారు అనంతరం వారిని స్థానిక సంఘం ప్రతినిధులు శాలువాలు కప్పి సన్మానించారు, ఆలయ అర్చకులు శ్రీనివాస్ , రాజు మాజీ జడ్పీటీసీ సభ్యులు మల్లుగారి నర్సాగౌడ్ లు అర్చన చేయించారు,ఈ కార్యక్రమం లో స్థానిక మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మహిళలు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు,పత్యేకపూజలు చేసి శ్రీ మహంకాళీ దేవికి మంగళహారతులు తీపి వంటల ను భోనాలను సమర్పించుకున్నారు,

# ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 9:** మెట్ పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి జువ్వాడి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ సీతక్కకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, క్యాబినెట్ మంత్రిగా పనిచేస్తున్నా వారు పేదల పట్ల పెన్నిధిగా పేరు గాంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంది విత్తనాల పంపిణీ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 9:** మెట్ పల్లి పట్టణంలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా పప్పు దినుసులు ఉత్పత్తి పెంచాలనే ఉద్దేశంతో రైతులకు కంది విత్తనాలను బుధవారం మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, సహాయ వ్యవసాయ సంచాలకులు డి. రమేష్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం వ్యవసాయ అధికారి దీపిక, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణదేవి ఆలయానికి నిధులు మంజూరు



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 9 :** కోరుట్ల పట్టణంలోని 28వ వార్డులో గల అన్నపూర్ణ దేవి ఆలయం అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కే.ఆర్. సురేష్ రెడ్డి రూ.1,50,000 నిధులను మంజూరు చేశారు. ఈ నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాన్ని బుధవారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, భక్తులు మరింత సౌకర్యవంతంగా దర్శించుకునేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి జీనియస్‌లో బోనాల ఉత్సవాలు



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 9 :** కోరుట్ల పట్టణంలోని భీముని దుబ్బలో గల సాయి జీనియస్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాల ఉత్సవాలను యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమ్మవారికి ప్రత్యేకంగా నైవేద్యం వండి, బోనాలను అలంకరించి, ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అందరిని అమ్మవారు చల్లగా చూడాలి అంటూ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చౌకీ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బోనాల ఉత్సవానికి ఎంతో ప్రత్యేకత ఉందని, మన పూర్వీకులు అనుసరిస్తున్న ఆచారాలను ఇప్పుడు కూడా కొనసాగించడమే మన సంప్రదాయ పరిరక్షణకు మార్గం అని విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ చౌకీ సుధా మాట్లాడుతూ మన సంస్కృతిని, సంప్రదాయాలను మరచిపోకూడదని, వాటిని ప్రేమతో పాటించాలని, ఇది మన బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఉత్సవాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలి

### -కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 9:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, కోరుట్ల మున్సిపాలిటీ ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త వేరు చేసే విధానం, హోమ్ కంపోస్టింగ్, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై అవగాహన కల్పించడంలో ముందడుగు వేసింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ పలువార్డుల పారిశుధ్య పనులను పరిశీలించడంతో పాటు ప్రజలతో మాట్లాడుతూ మీ ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలన్నారు. తడి చెత్తను కంపోస్ట్ సెంటర్‌కు తరలించి ఎరువుగా తయారు చేస్తామని, పొడి చెత్తను డి ఆర్ సి సి సెంటర్‌కు పంపుతామని అందరూ భాగస్వామ్యంతో ముందుకు వస్తే కోరుట్లను శుభ్రమైన పట్టణంగా మార్చొచ్చని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించేందుకు అవగాహన కల్పిస్తూ, హోమ్ కంపోస్టింగ్ ప్రాధాన్యతను కూడా వివరించారు. మెప్మా టీ.ఎం.సి శ్రీరామ్ గౌడ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిపక్ష ఒత్తిడి వల్లే ఉద్యోగాలపై కేంద్రం నిర్ణయం

**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 9 :** పదేళ్ల తర్వాత కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి ఉద్యోగాల నియామక అవసరం గుర్తొచ్చిందని,తాజాగా ప్రారంభించిన ఎంప్లాయ్ మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఈఎల్ఐ) పథకం కూడా ప్రతిపక్షాల ఒత్తిడివల్లే తీసుకురావాల్సి వచ్చిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. పార్లమెంటు బడ్జెట్ చర్చల్లో ఈ విధానాన్ని ప్రతిపాదించానని, ఇప్పుడు కేంద్రం అదే పథకాన్ని తీసుకురావడాన్ని స్వాగతిస్తున్నానన్నారు.ఇది చాలా ఆలస్యంగా తీసుకున్న నిర్ణయమని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు.ఇప్పుడు దేశంలో ఉద్యోగ రేటు 45 ఏళ్లలో అత్యధిక స్థాయికి చేరిందని,కోవిడ్ సమయంలో కోట్లాది మంది తమ ఉపాధిని కోల్పోయిన సమయంలో కేంద్రం మౌనం వహించిందని విమర్శించారు.ఈఎల్ఐ పథకం విజయవంతం కావాలంటే నకిలీ గణాంకాలు కాదు,నిజమైన ఉద్యోగా వకాశాలు కల్పించాలన్నారు. ఎంఎస్ఎం ఈలు,చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పూర్తి పారదర్శకత, బాధ్యత ఉండాలని,మన దేశానికి గ్లాసీ గణాంకాలు అవసరం కాకుండా ఉద్యోగాలు కావాలని ఎంపీ స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనాలే ముఖ్యం అనే ఆర్థిక తత్వం రావాలని, ఇదే నా పోరాట దిశ అని చెప్పారు.కేంద్రం ఇప్పుడు విన్నందుకు ఆనందంగా ఉంది కానీ, ప్రతిసారీ కదలడానికి పదేళ్ల, ప్రతిపక్ష ఒత్తిడి అవసరం అవ్వకూడదు అంటూ బీజేపీకి సందేశం ఇచ్చారు.

# లేబర్ కోడ్స్‌లను వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి



**చురకలు విలేఖరి వీణవంక జులై 09 :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా బుధవారం వీణవంక మండల కేంద్రంలో సిఐటియు కార్మికుల ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి బ్యాంక్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి. 29 చట్టాలను పాతపద్ధతిలో యధావిధి గా కొనసాగించాలని అలాగే రోజుకు 12 గంటల సమయం పని దినంగా కాకుండా పాత పద్ధతిలోరోజుకు 8 గంటల సమయంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అలంబిస్తున్న ధోరణి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరే విధంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలి. పాత పద్ధతులను చట్టాలను అమలు చేయకపోతే రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామపంచాయతీ జిల్లా కమిటీ సభ్యులు సండే సదయ్య, సిఐటియు కో కన్వీనర్ వెంకటేష్,తడి గొప్పుల రాజయ్య,హమాలి కార్మికులు మంత్రి రవి, నకిర్త ఓదెలు, యార రమేష్,బండి ఐలయ్య, సమ్మయ్య,సామ రాజేందర్, కోలుపుల రాజేష్, సదయ్య ,శంకర్ కార్మిక సంఘాల నాయకులు 60 మంది పాల్గొన్నారు.

## ప్రధాని ఆలోచనకు, ఆశయాలకు

# తూట్లు పొడుస్తున్న బండి సంజయ్

**-భావిభారత పౌరులను తీవ్రవాదులతో పోల్చడం సంజయ్ కు సిగ్గుచేటు**

**-గడచిన 6ఏండ్లలో సంజయ్ కరీంనగర్ లో చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి**

**-ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**కరీంనగర్, జులై 9 :** దేశంలో దారిద్ర రేఖకు దిగువనున్న పేద ముస్లింలను (పస్మాంద) చేరదీసి, వారి విద్యాభివృద్ధి కోసం బాటలు వేయాలని, ఓవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిస్తే, కేంద్ర మంత్రి బండి సంజయ్ మాత్రం, ప్రధాని మోదీ పిలుపుకు విరుద్ధంగా పనిచేస్తున్నట్లు ఉందని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఒక ప్రకటనలో బుధవారం వ్యాఖ్యానించారు. దారిద్ర రేఖకు దిగువనున్న తెలంగాణలో కుల, మతాల కతీతంగా, పేద విద్యార్థులందరికీ ప్రతి ఏటా 22,000 మందికి కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తున్న, ఎంఐఎం శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ పేదల కోసం స్థాపించిన విద్యాసంస్థల పై, బండి సంజయ్ అవాకులు చెవాకులు పేల్చడం సిగ్గుచేటన్నారు. సామాన్యుడికి కార్పొరేట్ విద్యను అందించాలనే దృఢ సంకల్పంతో అక్బరుద్దీన్ ఓవైసీ పేద విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను, కళాశాలలను స్థాపించి సేవలు చేస్తుంటే అభినందించాల్సింది పోయి, విమర్శించడం సరికాదన్నారు. గడచిన 70ఏండ్ల స్వతంత్ర భారతదేశం లో బిజెపి, సంఘ్ పరివార్ నుంచి ఏఒక్క నాయకుడైన, అక్బరుద్దీన్ ఓవైసి మాదిరిగా విద్యాసంస్థలను స్థాపించారా అని ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ఓవైసీ స్థాపించిన వృత్తి, విద్య కోర్సులైన టైలరింగ్, ఎంబ్రాయిడరింగ్ వంటి సంస్థల్లో ఉచితంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్ వర్గాలకు సంబంధించిన మహిళలు, పని నేర్చుకొని జీవన ఉపాధి పొందుతున్నారని వివరించారు. హిందూ, ముస్లిం, ఎంఐఎం, మస్జీద్, మదర్సా, ఓవైసీ, లవ్ జిహాద్ అనే పదాలు లేకుండా బండి సంజయ్ మాట్లాడే ప్రెస్ మీట్లో నోరు మెదపరని విమర్శించారు. ఈపదాలే లేకుంటే బిజెపికి పుట్టగతులు ఉండేవి కావని, బండి సంజయ్ ఎంపీగా గెలిచి, కేంద్ర మంత్రి అయ్యేవాడు కాదన్నారు. హిందూ, ముస్లిం, ఎంఐఎం పేరుతో, బూచి చూపిస్తూ ఎన్నికలు వచ్చిన ప్రతిసారిబిజెపి నాయకులు, బండి సంజయ్ హిందువులను ఓటు బ్యాంకుగా మార్చుకొని, స్వీయ రాజకీయ లబ్ధి పొందుతున్నారు తప్ప, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏ ఒక్కరోజు పరితపించిన దాఖలాలు లేవన్నారు. బిజెపికి కేవలం కుల,మత రాజకీయాలు తప్ప దేశంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. 2019లో బండి సంజయ్ ఎంపీగా గెలిచినప్పటి నుంచి ప్రస్తుతం కేంద్ర మంత్రి వరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో కేంద్ర ప్రభుత్వం నుండి ఏదైనా ఒక పెద్ద ప్రాజెక్టు తీసుకొచ్చి ఈప్రాంత అభివృద్ధి కోసం, ఇక్కడి యువకుల జీవనోపాధి కోసం చేసిన ఏ ఒక్క పనైనా నిరూపించాలని సవాల్ విసిరారు. విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడం సరైందే కానీ ఆ సైకిళ్లను కాషాయపు రంగుతో పంపిణీ చేయడం రాజకీయ లబ్ధి పొందడం కాదా అని ప్రశ్నించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లో దళితులకు సంబంధించిన భూమిని పట్టా చేసుకున్న మాటను బండి సంజయ్ ఎందుకు ప్రస్తావించాడని సవాల్ చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి నాయకులు చేస్తున్న పనులు నరేంద్ర మోడీ గడచిన పది సంవత్సరాలుగా ప్రజలను మోసం చేస్తున్న తీరు సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు మనం చూస్తూనే ఉన్నామన్నారు ఇలా పేదల కోసం స్థాపించిన విద్యాసంస్థలను టార్గెట్ చేసి మాట్లాడడం ఆయా విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులను తీవ్రవాదులతో పోల్చడం సంజయ్ చౌకబారుతనానికి నిదర్శనం అన్నారు. అక్బరుద్దీన్ ఓవైసీ స్థాపించిన 11 స్కూల్లు కళాశాలలో నిత్యం వేలాది మంది విద్యార్థులు చదువుతూ గడచిన 20 సంవత్సరాలలో లక్షలాది మంది పేద విద్యార్థులు ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, ఐఏఎస్, ఐపీఎస్ తోపాటు కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలుగా సేవలందిస్తున్నారన్నారు. లక్షలాదిమంది పేద కుటుంబాల్లో వెలుగులు నింపిన విద్యా ప్రదాత అక్బరుద్దీన్ ఓవైసీ అని కొనియాడారు.

# విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడాలి

**-మండల విద్యాధికారి శోభారాణి**



**చురకలు విలేఖరి వీణవంక జులై 09 :** హుజరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన వీణవంక మండలంలోని మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘన్ముక్ల మోడల్‌స్కూల్ నందు ప్రతిభా పురస్కారములను ట్రస్టు నిర్వాహకులు,మండల విద్యాధికారి శోభారాణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.మండల విద్యాధికారి శోభారాణి మాట్లాడుతూ.. పదవ తరగతిలో విజయం సాధించడం తొలిమెట్టు మాత్రమేనని భవిష్యత్తులో ఉన్నత చదువులలో ఇలాగే విజయం సాధించి నిర్ధారించుకున్న నిర్దిష్ట లక్ష్యాలను చేరుకోవాలని, బహుమతులు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అని అన్నారు. బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిస్ బేగ్ ,గంగిశెట్టి జగదీశ్వర్( రిటైర్డ్ టీచర్ ),వెంకట నరసింహారెడ్డి, నాగిరెడ్డి,మోడల్ స్కూల్ టీచింగ్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమా డబ్బులు అందజేత



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జులై 09 :** శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘం అలుగునూర్ సంఘం సభ్యులు అయిన ఎర్రవెల్లి సంపత్, బొల్లాడి కిషన్ రెడ్డి గార్లు ఇటీవల కాలంలో మరణించినారు వారికి భీమా డబ్బులు రావడం జరిగింది ఈ బీమా డబ్బులు వారి నామిని ఎర్రవెల్లి సంపత్ భార్య మమతకు 1,05,613 రూపాయలు అలాగే బొల్లాడి కిషన్ రెడ్డి భార్య బొల్లాడి జ్యోతి కి 1,05,690 సంఘం తరుపున అందించడం అయినది. సమితి అధ్యక్షులు మాదన వీరయ్య సంఘం అధ్యక్షులు చౌదరి పరశురాములు ఉపాధ్యక్షులు అగునూరి నరేష్ కుమార్ గారు, పాలకవర్గం గుడిపాటి లక్ష్మారెడ్డి, చిందం చంద్రయ్య, సిల్ల పర్షయ్య, జాప దేవేందర్ రెడ్డి, తమ్మనవేని ఓదెలు,చల్ల లక్ష్మణ్, సిరిసిల్ల అంజయ్య, చల్ల శ్రీనివాస్,గంజి సంజీవ్,చిందం మల్లేశం మరియు సంఘం అకౌంటెంట్ అనుమాండ్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

# కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిబండి సంజయ్ కుమార్‌ను కలిసిన నంది నరేష్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జులై 09 :** ఎల్లారెడ్డిపేట మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి లభించిన ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి చెందిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిబండి సంజయ్ కుమార్ ను, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపీని కలిసి తనకు మండల బిజెపి కార్యదర్శి పదవి ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వారితో చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి, బూత్ అధ్యక్షులు చందుపట్ల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 09 :** వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామ అంగన్వాడీ టీచర్ మారోజు స్వరూప పరిస్థితి ని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆమె కుమారుడు విష్ణు సాగర్ పలు విషయాలను వెల్లడించారు. తన తల్లి స్వరూప అంగన్వాడి డ్యూటీ ముగించుకుని ఇంటికి కాలినడకన వస్తుండగా లొద్ది తండాకు చెందిన నరేష్ తన ద్విచక్రవాహనాన్ని మార్గమధ్యంలో ఆపి మీ ఇంటి వద్ద దింపి వేస్తానని చెప్పి బైకు ఎక్కించుకొని మా ఇంటి వైపు కాకుండా గుండారం వైపు బైకును దారి మళ్ళించాడని దీంతో మా అమ్మ భయంతో బైకు ఆపుమని ఎంత బ్రతిమాలిన ఆపకుండా వేగాన్ని మరింత పెంచి లైంగికంగా వేధించాడని చంపడానికి ప్రయత్నిస్తూ బైక్ నుంచి తోసి



వేయడంతో రోడ్డు పై పడి తల పగిలి రక్తస్రావం అయిందని తన తల్లి సంఘటన కు సంబంధించిన విషయాల ను తెలుపటమే కాకుండా అక్కడ ప్రత్యక్షంగా చూసిన సాక్షులు చెప్పారని అయన వివరాలను వెల్లడించారు. శరీరకంగా కలువాలని లైగికంగా వేదించినాడమే కాకుండా బైక్ నుండి తోసివేయడం వల్లే ఈ ప్రమాదం జరిగింది అతనిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్ ఐ కి పిర్యాదు చేయగా పిర్యాదు చేసింది ఒక్కటైతే నేరస్తునికి అనకూలంగా కేసు నమోదు చేసినాడని కాంగ్రెస్ నాయకులతో అతడు అతని కుటుంబ సభ్యులు వాపోయారు. ఆమే పరిస్థితి విషమంగానే ఉందని తమ పిర్యాదు మేరకు కేసు కట్టాలని తమకు న్యాయం కావాలని వారు మొరపెట్టుకున్నారు, తాంచేసిన పిర్యాదు ను ఎస్ ఐ నమోదు చేసిన కేసు ఏమీటీదో జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్ పి ని కలిసి వివరిస్తామని వారు తెలిపారు. ఆమే పరిస్థితి ని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య, ఎఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, మెండే శ్రీనివాస్ యాదవ్, గంట బుచ్చా గౌడ్ లు డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు,

# కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో అట్టహాసంగా 'సైకిళ్ల పంపిణీ'






### -బండి సంజయ్ చేతులు మీదుగా సైకిళ్ల పంపిణీ ప్రారంభం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 9 :** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలోకేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ టెన్త్ చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత కరీంనగర్ టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్వినీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ మేయర్లు, డి.శంకర్, సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే....ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాలనే మాలో ఎప్పటికప్పుడు స్ఫూర్తినింపిన నాయకుడు ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ. వారి బాటలో నడుస్తూ మాకు చేతనైనంత సాయం చేస్తున్నాం. ఈ సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని కలెక్టర్ ప్రతిపాదించారు. ఆ ఆలోచనతోనే ఈరోజు టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తున్నం. ఇవి ప్రభుత్వ నిధులు కావు. అట్లని నేను కోట్లు ఖర్చు పెట్టేంత సంపన్నుడిని కాదు. మా దగ్గరకు వచ్చిన కొందరు కార్పొరేట్ కంపెనీల యాజమానులను మీరు సంపాదించిన సొమ్ములో కొంత సీఎస్సార్ ఫండ్ కింద ఇవ్వాలని కోరితే వారు సానుకూలంగా స్పందించి ఆ నిధులు అందిస్తే వాటితో సైకిళ్లను కొని మీకు పంపిణీ చేస్తున్నా.నేను కూడా చిన్నప్పటి నుండి మీలాగే పేదరికంలో పెరిగిన. ఇక్కడే కాపువాడలో పుట్టి పెరిగిన. తినడానికి ఇబ్బంది పడ్డ. మా తల్లిదండ్రులు మమ్ముల్ని ఎంతో కష్టపడి చదివించారు. మీలాగే అనేక కష్టాలు పడ్డ. మీ అమ్మనాన్నల్లాగే మా అమ్మనాన్న కూడా వంట చేయడానికి, చదివించడానికి నానా కష్టాలు పడ్డవాళ్లే. కష్టపడి ఈ స్థాయికి వచ్చిన. కష్టాలు తెలిసిన వ్యక్తిని కాబట్టే మీరు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో రోల్ మోడల్. ఒడిశా నుండి వచ్చి కష్టపడి పనిచేస్తూ మీ అందరికీ స్ఫూర్తిగా ఉన్నారు. పోలీస్ కమిషనర్ బీహార్ నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన తండ్రి మిలటరీలో పనిచేశారు. క్రమశిక్షణతో ఎదిగి వచ్చారు. వీళ్లే కాదు... మహాత్మాగాంధీ, అంబేద్కర్, మోదీ కూడా పేదరికం నుండి ఎదిగిన వాళ్లే. ముఖ్యంగా అంబేద్కర్ ఎన్ని కష్టాలు అనుభవించారో, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారో మాటల్లో చెప్పలేం. ఇప్పుడు మీ కష్టాలను తీర్చడానికి మోదీ ఉన్నాడు. మా హయాంలో ఆదుకునే వాళ్లే లేరు.మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది.

# రాజీవ్ గాంధీ సివిల్స్ దరఖాస్తు చేసుకోండి

### -గడువు ఈ నెల 12 వరకు పొడిగింపు
### -సీఎండీ ఎన్.బలరామ్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 9.:** రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం



నుండి సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసై మెయిన్స్ కు హాజరవుతున్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ కు గతంలో ఇచ్చిన గడువు తేదీ ఈనెల 7వ తేదీతో ముగి సిపోయింది. అయితే అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12వ తేదీ వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని 12వ తేదీలోగా దరఖా స్తులు అన్లైన్ లో సమ ర్పించాలని కోరారు. అలాగే సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన సింగరేణి ఉద్యోగుల పిల్లలకూ రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు.ఇదీ నేపథ్యం...గతేడాది రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించారు. గతేడాది 140 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వీరికి ఒక్కొక్కరికి సింగరేణి సంస్థ లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహక నగదును అందజేసింది. వీరిలో 20 మంది మెయిన్స్ లోనూ పాసై ఇంటర్వ్యూకి ఎంపిక కాగా వారికి కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహకాన్ని అందించింది. ఇదే విధంగా ఈ ఏడాది కూడా తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది.

# పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు పిఎస్ఆర్కు ఆహ్వానం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్ జులై 9 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో జరగనున్న శ్రీ పోచమ్మతల్లి, పోతురాజు, నాభిశిల (బొడ్రాయి), భూలక్ష్మి మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొనా లని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగో టి శ్రీనివాసరావును గ్రామస్థులు ఆలయ అర్చకులు సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసారు. ఈ కార్యక్ర మంలో కొమ్ము రాంబాబు,సుగ్రీవరావు, రాజేశం, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బండ లింగంపల్లిలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన చక్రధర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 09 :** పార్టీలకు అతీతంగా ఇల్లు లేని పేదలందరికీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కె చక్రధర్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి పేదలకు ఇళ్లను కేటాయిస్తోందని అన్నారు. బిస్మిట్ స్థాయిలో పనులు పూర్తయిన లబ్ధిదారుల ఖాతాల్లో రూ లక్ష రూపాయలు జమ అయ్యాయని పేర్కొన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయంలో ఆ పార్టీకి చెందిన నాయకుల అనునాయులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని చక్రధర్ రెడ్డి స్పష్టం చేశారు. అక్కడ ముస్తాబాద్ మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజిరెడ్డి, కొత్తపల్లి నర్సింలు, తదితరులు ఉన్నారు,

# తుఫాను నష్ట తీవ్రత జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలి

### అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 9 :** వర్షాకాలంలో వర్షాలు తుఫానులు తో నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అని అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు. బుధవారం అంతర్గాం తహసిల్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు తుఫానుల కారణంగా సంభవించే నష్ట తీవ్రతను తగ్గించుట లేదా అతి తక్కువ ప్రభావితం అవుటకు తీసుకోవలసిన వాటిపై జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచించారు. గోదావరి నదికి అతి సమీపంలో అంతర్గాం మండలం ఉండటం వల్ల భారీ స్థాయి ప్రాజెక్ట్ అయిన ఎల్లంపల్లికి అతి తక్కువ సమీపంలో ఉండుట వల్ల విపత్తు ప్రభావం తీవ్రతకు అవకాశం ఎక్కువ ఉందని అన్నారు. ప్రతి అధికారి భారీ వర్షాలు ఉన్నాచో అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ కర్ణాకర్ డిప్యూటీ తాసిల్దార్ మల్యాల తిరుపతి వ్యవసాయ అధికారి కే సతీష్ కుమార్ అలాగే పి నాగరత్న ఎల్క్ట్రికల్ ఏఈ ఎన్ శంకర్ వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





**-జర్నలిస్టుల సమస్యలు తెలిసిన వాడిని**
**-రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**-జగిత్యాలలో ఘనంగా టియుడబ్ల్యుజె (ఐజేయూ) మహాసభ**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 9 :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, తనకు జర్నలిస్టుల సమస్యలు తెలుసు నని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్లో టియుడబ్ల్యుజె (ఐజేయూ) తృతీయ మహాసభలకు జగిత్యాల ఎమ్మె ల్యే డా.సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మె ల్యే డా. కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్, రాష్ట్ర టియుడబ్ల్యుజె అధ్యక్షుడు విరాహత్ అలీలతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ తనకు జర్నలిస్టుల సమస్యలు తెలుసునని, జర్నలిస్టులకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉందని, జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇతర సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జర్నలిస్టులు తనకు ఎల్లవేళలా అండగా ఉంటున్నారని, వారి సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు. అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్లసంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కోరుట్ల నియోజకవర్గంలో 80 మంది పాత్రికేయులకు ఇండ్ల స్థలాలతో పాటు ఇండ్లు కట్టించామని, త్వరలోనే మరికొంత మందికి ఇండ్లు మంజూరు అయ్యేలా తనవంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో కలసి సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించామన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు మంజూరు అయ్యేలా రాష్ట్ర నాయకత్వం పని చేస్తుందన్నారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్, ఎమ్మెల్యే డా.యం. సంజయ్ కుమార్, డా. కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, కాంగ్రెస్ కోరుట్ల ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర నాయకులను జిల్లా పాత్రికేయులు శాలువాలతో సన్మానించి మెమోంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఐజేయూ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, మహమ్మద్ ఇమ్రాన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సురేందర్ కుమార్, కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాలచారి, టివి. సూర్యం, ముజాహిద్ ఆదిల్, జిల్లాలోని వివిధ మండలాల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 9:** జగిత్యాల పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని 21, 22, 32, 33, 34, 39, 40వ వార్డుల్లో రూ.1 కోటితో చేపట్టనున్న పలు అభివృద్ధికి కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, పట్టణంలో పచ్చదనం, పారిశుద్ధ్యం కోసం ప్రజల సహకారం అవసరమన్నారు. జగిత్యాల పట్టణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రూ.140 కోట్లు మంజూరు అయ్యాయని, ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి జగిత్యాల పట్టణ అభివృద్ధికి రూ.50 కోట్లు ప్రత్యేకంగా కేటాయించారని తెలిపారు. అర్హులందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులకు మహిళ సంఘాల ద్వారా మరో రూ. 1 లక్ష రుణం అదనంగా వచ్చే అవకాశం ఉందని, లబ్దిదారులు ఈ రుణాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణ ప్రజలు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు సుధాకర్, శంకర్, ఎల్లారెడ్డి, గంగాసాగర్, పద్మజ శ్రీనివాస్, గంగమల్లు, ధర్మరాజు, సమీండ్ల వాణి శ్రీనివాస్, ఆవారి శివ కేసరి బాబు, పులి రమ, నాగేష్, శ్రీమంజరి, అంజయ్య, శంకర్, రాజు, వేణు, గట్టు రాజు, ఏవో శ్రీనివాస్, డిఈ వరుణ్,ఏఈలు అనిల్, శరణ్ తేజ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సమస్యలున్నా సంక్షేమం వీడం

**చురకలు విలేఖరి తిమ్మాపూర్ జూలై 09:** ఆర్థిక పరమైన సమస్యలున్నప్పటికీ ప్రజల సంక్షేమాన్ని విస్మరించబోదని, ఇచ్చిన హామీల మేరకు పథకాలు అమలు చేస్తుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం తిమ్మాపూర్ మండలం అల్గునూరు గ్రామంలో 86 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని విమర్శించారు. ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన గత పాలకులు రాష్ట్ర ఖజానాకు తూట్లు పొడిచారని, సుమారు 8 లక్షల కోట్ల మేరకు అప్పులు మిగిల్చారని, వారు చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన దయనీయ పరిస్థితి కల్పించారన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సమస్యల సాకుతో సంక్షేమాన్ని వీడబోదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అంటేనే మాటకు కట్టుబడే పార్టీ అని, ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలను అమలు చేసి తీరుతుందని ఆయన తెలిపారు.గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట పేదలకు ఆశజూపి వారి ఆశలు అడియాశలు చేశారని ఎమ్మెల్యే కవ్వంపల్లి విమర్శించారు.సొంతింట కలను సాకారం



కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తూ నిరుపేద సొంతింటి కలను సాకారం చేస్తున్నామన్నారు. ఇళ్లు లేని నిరుపేదలందిరికీ ఇళ్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. నివాశన స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వపరంగా స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. త్వరలోనే నివేశన స్థలాలు ఇప్పించేందుకు సత్వర చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తమ్మనవేణి రమేశ్ యాదవ్, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి,కంది అశోక్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి,లక్ష్మీనారాయణరెడ్డి, కాల్వ స్వప్న మల్లేశం, అయితం లావణ్య మహేష్, పి.మహేష్, దాసం నాగేందర్, తొర్తి అరవింద్, కె.కొంరయ్య

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

అల్గునూర్ గ్రామానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెక్కులు పంపిణీ చేశారు. ఈ గ్రామానికి చెందిన ఎనిమిది మందికి 2.28 లక్షల రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో అందజేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అలాగే రూ.5 లక్షల నిధులతో పునర్నిర్మించిన ఖబరస్తాన్ ను కూడా ఆయన ప్రారంభించారు. మహాత్మానగర్ లో ఎల్ఎండీ కాలనీలోని పంచముఖి హనుమాన్ ఆలయం నుండి మహాత్మానగర్ గ్రామ పంచాయతీ వరకు రూ.54.లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం సీసీ రోడ్డు నిర్మాణం విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా, ఆయన సానుకూలంగా స్పందించి రోడ్డుకు అవసరమైన నిధులు మంజూరు చేశారు.

## తెలంగాణకు ఎక్కువగా
# యూరియా కేటాయించాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 9.:** తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయానికి సంబంధించి సీజన్కు అవసరమైన యూరియా కేటాయింపుల్లో అన్యాయం జరిగిందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. రాష్ట్రానికి అవసరమైన యూరియా కేటాయింపుల్లో తగ్గింపు చేయడం సరికాదన్నారు. ఈ మేరకు బుధవారం రోజున పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రినీ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పెద్దపల్లి పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని రామగుండంలో రామగుండం ఫెర్టిలైజర్స్ కెమికల్ లిమిటెడ్ ఫ్యాక్టరీ (ఆర్ ఎఫ్ సి ఎల్ ) ఉన్నప్పటికీ యూరియా కేటాయింపులో అన్యాయం జరగడాన్ని ప్రశ్నించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లించి సరఫరా చేస్తున్నారని ఎంపీ వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ అవసరాలను తీర్చడానికి 10.4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందన్నారు. ఏప్రిల్-జూన్ 2024 లో, తెలంగాణకు 1.3 లక్షల టన్నులు కేటాయించబడ్డాయి....కానీ 2025లో అదే కాలానికి కేటాయింపును 71,773 టన్నులకు తగ్గించారని, ఇది 45% కంటే ఎక్కువ అని పేర్కొన్నారు. జూలై 2025 కి, తెలంగాణ కోటా 60,000 టన్నుల నుండి (గత సంవత్సరం) కేవలం 30,000 టన్నులకు తగ్గించబడిందని లేఖలో పేర్కొన్నారు. వ్యవసాయ సీజన్ పెరుగుతున్న నేపథ్యంలో ఇటువంటి తీవ్రమైన కోతలు అన్యాయమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది రైతుల జీవనోపాధిని దెబ్బతీయడంతోపాటు ప్రమాదంలో పడవస్తాయని ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబం ధించి వ్యవసాయ రైతులకు కేటాయించబడే యూరియా కేటాయింపుల్లో రాజకీయ పక్ష పాతాలను పూర్తిగా వీడి పారదర్శకంగా వ్యవ హరించాల్సిన అవసరం ఉందని ఎంపీ వంశం కృష్ణ స్పష్టం చేశారు.(ఆర్ ఎఫ్ సి ఎల్) నుండిసంవత్సరానికి 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. అయితే.... మే 2023 లో, రామగుండం ఫెర్టిలైజర్స్ కెమికల్ లిమిటెడ్ ప్రాజెక్ట్ నుండి 1.17 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేసింది. అయినప్పటికీ, తెలంగాణకు 44,701 టన్నులు మాత్రమే సరఫరా చేయబడింది. మిగిలినది ఇతర రాష్ట్రాలకు మళ్లించబడిందనీ, ఎరువుల కేటాయింపులో స్పష్టమైన రాజకీయ పక్షపాతం కనిపిస్తుందని ఎంపీ వంశీకృష్ణ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోప్రధాన ఎరువుల ఉత్పత్తి కేంద్రానికి నిలయంగా ఉన్నప్పటికీ రాష్ట్రానికి యూరియా కేటాయింపుల్లో అన్యాయం జరగడం బాధాకరమన్నారు. రాష్ట్రం లోని వ్యవసాయానికి హక్కుగా ఉన్న వాటాను ఉద్దేశపూర్వకంగా తిరస్కరించడం వల్ల రాష్ట్ర రైతులను సంక్షోభంలోకి నెట్టు వేసే పరిస్థితి వస్తుందని ఎంపీ వంశీకృష్ణ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ పక్షపాతాన్ని వీడి...అందరికీ న్యాయంగా వచ్చే వాటా కేటాయింపుల్లో పారదర్శకత విధానాన్ని పాటించాలని పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ సూచన చేశారు. నిర్లక్ష్యం చేస్తే తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు అన్యాయం జరిగే పరిస్థితి ఎదురవుతుందన్నారు.